APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఆదివారం | 05 ఏప్రిల్ 2026 | సంపుటి : 17 | సంచిక : 207 | పేజీలు : 12 | వెల : 5/-



## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

2లో

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

96765 49223

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



# గులాబీలదే పైచేయి!



- బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి
- పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక
- క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక
- రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీం పట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్‌ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో...

## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం .. ఎన్నిక సందర్భంగా జోగు రామన్న హౌజ్ అరెస్ట్



2లో


## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

# రేవంత్ పనే!



- గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపాఫీసుపై కొందరు దాడి
- కాంగ్రెస్ గూండాల పనేనన్న బీఆర్ఎస్ శ్రేణులు
- రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే ఈ దాడికి వ్యూహం
- ఘటనను తీవ్రంగా ఖండించిన హరీష్ రావు
- ప్రజాస్వామ్యంపై సీఎం చేసిన దాడిగా ఆరోపణ
- అధికార పార్టీ తొత్తులుగా పోలీసులంటూ ధ్వజం
- 'హేట్ స్పీచ్ బిల్' స్వభావం ఇదేనా అంటూ ప్రశ్నలు
- దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్





**హైదరాబాద్, నీలగిరివార్త :**

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజాపాలన అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలుచేస్తారా? అని అన్నారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్ కౌంట్‌డౌన్ స్టార్ట్ : కేటీఆర్

2లో

# ఏం తగ్గవు!

- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు
- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



**తిరువనంతపురం, నీలగిరివార్త :**

జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్ డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ

మిగతా 2వ పేజీలో...

# బాసర మాస్టర్ ప్లాన్ రెడీ

- ప్రణాళికలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్
- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలుండాలని ఆదేశం
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అభివృద్ధి పనులపై అధికారులతో సీఎం సమీక్ష



**హైదరాబాద్, నీలగిరివార్త :**

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ. 225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణ సంపదను కొల్లగొడుతున్న రేవంత్

- కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

**వరంగల్, నీలగిరివార్త :**



తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం

మిగతా 2వ పేజీలో...



## గడువు ముగుస్తోంది

- ఇరాన్‌కు మరోమారు అమెరికా అధినేత ట్రంప్ హెచ్చరిక

2లో

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

- అందుకే తనపై సిఐడి విచారణ
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

2లో

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నీలగిరివార్త :**

రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా?అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని

మిగతా 2వ పేజీలో...




## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఫంక్షన్ నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా ప్రమాదం
- ఒకే కుటుంబానికి చెందిన 9 మంది దుర్మరణం
- మృతుల్లో ఆరుగురు చిన్నారులే
- ఐదుగురు బాలికలు, ఒక బాలుడు

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది ప్రాణాలు కోల్పోయారు.

2లో



## అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ

- బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్
- వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు
- ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం

**పెద్దపల్లి, నీలగిరివార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ప్లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ

మిగతా 2వ పేజీలో...

neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY


03 ఆదివారం 05 - ఏప్రిల్ - 2026

## ఇసుక కొనుగోలుకు 'మన ఇసుక -- వాహనం' ఆన్‌లైన్ విధానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గృహ నిర్మాణదారులకు సులభంగా ఇసుక సరఫరా..
పారదర్శకత కోసమే ఆన్‌లైన్ పోర్టల్ అమలు.వివరాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ల్లాలోని గృహ నిర్మాణదారులు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సులభంగా మరియు పారదర్శకంగా పొందేందుకు ప్రభుత్వం "మన ఇసుక -- వాహనం" ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో యుఎ తెలిపారు.దరఖాస్తు చేసుకునే విధానం:ఇసుక అవసరమైన వినియోగదారులుప్రభుత్వం ఈ కేటాయించిన ష్ట్రజూ:7/స్త్రఎఅజ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ్ పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
ఆన్‌లైన్‌లో కోసం వచ్చిన దరఖాస్తునుర్తయ్యాక దరఖాస్తుదారుడికి లభించే= కోడ్‌ను సంబంధిత ఇసుక రీచ్ వద్ద చూపించి, ట్రాక్టర్ ద్వారా ఇసుకను పొందే అవకాశం ఉంటుంది.ప్రభుత్వ పనుల కోసం సంబంధి (టన్నుకు):ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:లిఇందిరమ్మ ఇళ్లు: రూ. 14.2 (టన్నుకు)లిస్థానిక గృహ నిర్మాణదారులు: రూ. 900 (టన్నుకు)లిప్రభుత్వ పనులు: రూ. 660 (టన్నుకు)ఏదైనా కారణం చేత కేటాయించిన రీచ్‌లో ఇసుక సరఫరా కాకపోతే,వినియోగదారులు తమకు అనువైన మరో ఇసుక రీచ్‌ను మార్చుకునే వెసులుబాటు కూడా ఈ పోర్టల్‌లో కల్పించబడింది.ఇసుక సరఫరాలో అక్రమాలను అరికట్టి,సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను అందించడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.కావున, వినియోగదారులు ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కుత్బుల్లాపూర్‌లో భారీ డ్రగ్స్ పట్టివేత








**మెథాంఫెటమైన్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్..**

**- ఇంస్టాగ్రామ్ వేదికగా డ్రగ్స్ విక్రయాల గైడెన్స్ కు స్వస్తి**

**- ఇద్దరు అరెస్టు...పరారీలో ఒకరు**

**- రూ. 63 లక్షల విలువైన 316 గ్రాముల మెథాంఫెటమైన్ స్వాధీనం**

**-కుత్బుల్లాపూర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసులను అభినందించిన డిసిపి కోటిరెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్‌లో భారీ డ్రగ్స్ పట్టివేత... మెత్తఫెటమైన్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి లక్షల్లో విలువైన మత్తు మందును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.
కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ సమీపంలో నిషేధిత మత్తు మందు మెత్తఫెటమైన్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు."గోప్య సమాచారం ఆధారంగా చర్యలు తీసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద నుంచి 316 గ్రాముల మెత్తఫెటమైన్, దాదాపు 63 లక్షల రూపాయల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాం." పోలీసులు నిందితుల వద్ద నుంచి 316 గ్రాముల మెత్తఫెటమైన్‌తో పాటు 2 వెయింగ్ మిషన్లు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయం పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

నగరంలో డ్రగ్స్ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారులోకల్ వైబ్స్, జీడిమెట్ల: యువతే టార్గెట్గా సాగుతున్న మత్తు దందాకు పోలీసులు చెక్ పెట్టారు. నిన్నటి దాకా గంజాయితో పట్టుబడిన స్మగ్లర్లు, ఇప్పుడు అత్యంత ఖరీదైన డ్రగ్స్ను నగరంలోకి దించుతున్నారు. తాజాగా చింతల్ సమీపంలో కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో ఏకంగా రూ.63 లక్షలకు పైగా విలువైన 'మెథాంఫెటమైన్' (వీవ్త్తుఎజూష్ట్రమ్ఎఅఅవ) పట్టుబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ అంశంపై కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిసిపి కోటిరెడ్డి వివరాలను తెలియజేశారు. అడిషనల్ డీసీపీ పురుషోత్తమరావు, ఏసిపి బాలగంగి రెడ్డి, ఎస్ఓటి అడిషనల్ డీసీపీ విశ్వప్రసాద్, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, ఎస్ఓటి సిఐ శ్యాంప్రసాద్, ఎస్ఓటి ఎస్ఐ రామనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు..

**పక్కా సమాచారంతో దాడులు..**

ఏప్రిల్ 3, 2026న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ కమాన్ సమీపంలో ఉన్న గణేష్ నగర్ లో చట్టవిరుద్ధంగా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో కుత్బుల్లాపూర్ ూూ మరియు జీడిమెట్ల పోలీసులు వ్యూహాత్మకంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అత్యంత ఖరీదైన డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 316 గ్రాముల మెథాంఫెటమైన్ (విలువ రూ.63,20,000), 2 తూకం వేసే యంత్రాలు (విలువ రూ.8,000), 1 మొబైల్ ఫోన్ (విలువ రూ. 10,000) లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.63 లక్షల 38 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**పరారీలో మాస్టర్ మైండ్..**

ఈ ఆపరేషన్లో డ్రగ్స్ అమ్ముతున్న జీడిమెట్లకు చెందిన వేముల సాయి కుమార్ (పెడ్లర్), అలాగే డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న జగద్గిరిగుట్టకు చెందిన తిరుమల అరవింద్ అలియాస్ మారి (కన్స్యూమర్)లను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ ముఠాకు ప్రధాన సరఫరాదారుడిగా ఉన్న కుత్బుల్లాపూర్కు చెందిన 'పూజిత్' అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పూజిత్ ఇన్స్టాగ్రామ్ ద్వారా వీరికి పరిచయమై, ఎక్కడ డ్రగ్స్ తీసుకురావాలి, ఎలా విక్రయించాలి అని గైడ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.కేసులి లికమర్షియల్ క్వాంటిటీ.. నాన్-బెయిలబుల్నిందితుల వద్ద దొరికిన డ్రగ్ పరిమాణం 50 గ్రాములు దాటితే చట్టప్రకారం 'కమర్షియల్ క్వాంటిటీ' కింద పరిగణిస్తారు. వీరు ఏకంగా 316 గ్రాముల మెథాంఫెటమైన్తో పట్టుబడటంతో, 2 చీణూ ? ( 8(ఛి) తీ/ష 22(ఛి), 27(ఎ), 29) కింద క్రైమ్ నంబర్ 306/2026 తో నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లుగా డిసిపి కోటిరెడ్డి తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు.

**రివార్డు ప్రకటించిన డిసిపి..**

చట్టవిరుద్ధమైన డ్రగ్స్ విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాలు, నకిలీ విత్తనాలు, లేదా నకిలీ ఆరోగ్య ఉత్పత్తుల తయారీకి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సమాజాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బేస్ లెవెల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు కూడా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఈ భారీ డ్రగ్స్ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభకనబరిచిన కుత్బుల్లాపూర్ ూూ, జీడిమెట్ల పోలీసులను డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వారికి తగిన రివార్డులు అందజేస్తామని తెలిపారు.

# బాన్సువాడ నియోజకవర్గం

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం, ఆరోగ్య ఉప కేంద్రం ( హెల్త్ సబ్ సెంటర్ ) ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారుబాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో, కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పోచారం గారు రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలి. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ క్వింటాలుకు రూ 2389/- దీ గ్రేడ్ క్వింటాలుకు రూ 2369/- అనంతరం కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపాన్ని మరియు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ( హెల్త్ సబ్ సెంటర్ ) ను ప్రారంభించిన పోచారం గారుపాల్గొన్న పోతంగల్, కోటగిరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు







# న్యూ బస్ స్టాండ్‌లో హత్య చేసి పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**సెల్ ఫోన్, నగదు కోసం దాడి -- నిందితుడి నుండి ఫోన్ స్వాధీనం**

**కేసును ఛేదించిన కామారెడ్డి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పి బి చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్ స్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి వివరాలను వెల్లడించారు.గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, కామారెడ్డి బస్ స్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయమై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో నిందితుడు బాధితుడైన శ్రీనివాస్ (కూలీ) పై ముఖం మరియు ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కిందపడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఇట్టి విషయం పై బస్ స్టాండ్ కంట్రోలర్ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగినదిఘటన వివరాల్లోకి వెళ్తే:గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె, మరో కూలీ అయిన శ్రీనివాస్‌తో మొబైల్ ఫోన్ విషయమై గొడవకు దిగాడు. ఈ క్రమంలో నిందితుడు శ్రీనివాస్‌పై ముఖం మరియు ఛాతిపై తీవ్రంగా దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న ఒప్పో (రాజూజూశీ) మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని నిందితుడు పరారయ్యాడు. బస్టాండ్ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా నిందితుడు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఈరోజు కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా, అతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించారు.నిందుతుని వివరాలు:ఆకాష్ నాగురావ్ కోవె ూ/శీ నాగురావ్ కోవె, వయస్సు: 28 సం , =/శీ పంగిడి గ్రామం, అర్ని తలోక్ యవత్మాల్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం. రికవరీ సొత్తు: నిందితుడి వద్ద నుండి మరణించిన వ్యక్తికి సంబదించిన ఒక ఒప్పో కంపెనీ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొనైనది.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ బి. నరహరి, ఏఎస్ఐ రంగా రావు, కానిస్టేబుళ్లు కమలాకర్, రాజు, సంపత్ లను జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, నిందితుడి ఆచూకీకి సంబంధించిన సమాచారం అందించిన షేక్ సద్దాంను ఎస్పీ అభినందించి ప్రశంసించారు.

**కరీంనగర్,చొప్పదండి,బి.లే.ఏ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమితులైన టి.పి. సి.సి స్టేట్ జనరల్ సెక్రెటరీ కిశుభాకాంక్షలు తెలియజేసిన రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో రిటైర్డ్ ఎస్సై పోలీస్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ, కరీంనగర్ చొప్పదండి ,బి.లే.ఏ. గా నియమితులైనందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ రిటైర్డ్ ఎస్సై ఉద్యోగుల అధ్యక్షులు, లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మజార్, హల్తర్, సాయన్న, మజార్, ఆనంద్ రావు, గాంధీ గౌడ్, మధుసూదన్ గౌడ్, కోనారెడ్డి, రాంగోపాల్ గౌడ్, రమేష్. రాంగోపాల్ గౌడ్, లక్ష్మణ్, రాఘవులు, వీరయ్య, రామచంద్రం, ఇదాయత్ అలీ, ఉన్నారు.



# గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి హేయమైన చర్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



చిలుక పెంటయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు చేసిన దాడిని ఖండిస్తున్న. టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడము ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్పించినట్లే ఇలాంటి చర్యలు ఎవరు సమతించరు. ఇట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అధికార అహంకారంతో ఇలాంటి దాడులు చేయడము మంచి సంప్రదాయం కాదు ప్రజలకు మోస పూర్తి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినారు. అన్ని వర్గాల ప్రజలను రైతులను మోసం చేసినారు. ఇప్పుడు డైవర్ట్ పాలిటిక్స్ వద్దు . వెంటనే దాడికి పాల్పడ్డ వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అనే ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం డిమాండ్ చేస్తున్నాం ఇలాగే చేస్తుంటే మేము ఊర్కనే ఊరుకోం పార్టీ ఆదేశిస్తే మేము కూడా రోడ్డుపై వస్తాం ఆస్మాత్ జాగ్రత్త. చిలుక పెంటయ్య టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు తెలిపారు

# ఫినో బ్యాంక్ పేరుతో మోసాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ డిమాండ్

**ఎమ్మిగనూరు :04 ఏప్రిల్ నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఫినో బ్యాంక్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగులు నేపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపులు గుంపులుగా ఉన్న వారిని చూసి ఫినో బ్యాంక్ సంబంధించిన ఏజెంట్లు తక్కువ అమౌంట్ తో అకౌంట్లు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని పత్రికల్లో రావడం ఆలోచించాల్సిన విషయమని అన్నారు. అలాగే కొంతమంది అకౌంట్ హోల్డర్ ను నేను కలవగా మా మిత్రులు చాలా మంది మోసం పోవడం జరిగిందని చోప్పడం చాలా విడ్డురం అని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అగ్రహారం గ్రామానికి చెందిన కొందరు బస్టాండ్ సమ్మిపం లో ఉన్న మొబైల్ సెంటర్ లో పని చేస్తున్న ఉన్న వారు ఒక్కరు, పెద్ద పార్కు సమీపంలో ఉన్న వారు ఒక్కరు, గార్లదిన్నె గ్రామంలో కొందరు, కాలుగొట్ల గ్రామంలో కొందరు ఇలా చాలా గ్రామాల ప్రజలు నష్టపోవడం జరిగిందని నాకు తెలిపారు. నా దగ్గరకు వచ్చి అకౌంట్ చేసి ఎల్లవేళలా మీ వెంటనే ఉంటానని, మీకు డబ్బును మీ ఇంటి దగ్గర వచ్చి ఇస్తానని మా డబ్బులు పడిన వాటిని పడలేదని కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తున్నాడని తెలిపారు. అకౌంట్లు చేయడం టార్గెట్ గా పెట్టుకుని ప్రజలకు అకౌంట్లో చేసి, వారి ఏటీఎం కార్డు పిన్ జనరేట్ చేయకుండా మోసం చేస్తున్నాడని తెలిపారు. సాక్షాదారాలతో సహా అకౌంట్ హోల్డర్లు ఇవ్వడం జరిగింది. సోమవారం జరుగు ప్రజా దర్బార్ లో అతను పైన ఎస్పీ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈయన అకౌంట్లో ఓపెన్ చేసి ప్రజలకు రావలసిన అమౌంటును మధ్యలో కాజేస్తున్నాడని అకౌంట్లో హోల్డర్లు చెప్పడం జరిగిందని తెలియజేశారు. ఒక పత్రికలో అయితే ప్రజలకు జరుగుతున్న మోసాలపై ప్రత్యేక కథనం రాయడం జరిగింది. ఆ పత్రికలో వచ్చిన కథనాన్ని విచారించగా ప్రజలు చెబుతుంటే ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులకు గురిఅయినట్లు తెలుస్తుంది. ఈ ఫినో బ్యాంకు ఎమ్మిగనూరు ఏజెంట్ పై తన అకౌంటును నేరుగా డబ్బులు పడటం ఏంటని తన అకౌంట్లో ట్రాన్సేషన్



ఎంక్వయిరీ చేస్తే తప్ప ప్రభుత్వం నుంచి తల్లికి వందనం, రైతు భరోసాలాంటి అన్నిటిని మోసం చేశాడాని తెలిసింది. చదువు లేని రైతులను అమాయ కులైనటువంటి వారిని మోసం చేయడం జరుగుతుందనీ కాబట్టి తక్షణమే ఇలాంటి వారిపై విజిలెన్స్, ఎసిబి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతను వేళలో కాదు కోట్లలో ట్రాన్స్ఫర్ ట్రాన్సేషన్ జరిగిందని, అకౌంటు దారులకు నేరుగా డబ్బులు పడే విధంగా చూడాలని అకౌంట్ హోల్డర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారాని తెలియజేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

## శ్రీ సుశమీంద్ర ఆరాధన మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన టిటిడి అధికారులు

**మంత్రాలయం,ఏప్రిల్ 4 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ సుశమీంద్ర తీర్థ ఆరాధన మహోత్సవం సందర్భంగా టీటీడీ అధికారులు రామకృష్ణ టీటీడీ నుంచి శ్రీ వారి పట్టు వస్త్రాలను తీసుకొచ్చి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులకు సమర్పించారు. ఈపవిత్ర పట్టు వస్త్రాలను స్వామి వారు స్వీకరించి శ్రీ రాయారు మరియు శ్రీ సుశమీంద్ర తీర్థుల బృందావనంలో సమర్పించారు. తదనంతరం శ్రీ రామకృష్ణులు స్వామీజీకి టిటిడి వస్త్రం, ప్రసాదం అందించారు. అలాగే శ్రీ మఠం పీఠాధిపతులు టిటిడి అధికారులను మెమెంటో,ఫల మంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం శ్రీ సుశమీంద్ర తీర్థుల మూల బృందావనానికి మహా పంచామృతాభిషేకం నిర్వహించారు. అలాగే శ్రీ సుశమీంద్ర తీర్థ రథోత్సవాన్ని వైభవంగా ప్రారంభించారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన తాళ్లపూడి ఇసుక ర్యాంపులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లోని బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపుల వివాధాలకు ఎట్టకేలకు తెరపడింది. వేగేశ్వరపురం లో పుట్టిన వైరం మిగతా ర్యాంపులకు పాకింది. చివరకు కొవ్వూరు లో పార్టీ పెద్దలు వివాదాలకు తెరపడేలా చర్యలు తీసుకోవటం తో కథ సుఖాంతం అయ్యింది. శనివారం ప్రక్కిలంక, తాళ్లపూడి లో రెండు ర్యాంపులు తిరిగి ప్రారంభమయ్యాయి.



## రీ సర్వే పనులు పరిశీలించిన ఆర్డీవో

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి రీ సర్వే కార్యక్రమం లో జాగ్రత్త లు పాటించాలని కొవ్వూరు ఆర్డీఓ కాకర ఆనందరావు పేర్కొన్నారు. ఆయన తాళ్లపూడి మండలం లోని మలకపల్లి గ్రామం లో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. సర్వే జరుగుతున్న తీరు ఆయన పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. మలకపల్లి రెవెన్యూ పరిధి లో 2160 ఎకరాలు ఉండగా, ఇప్పటికే 1680 ఎకరాలు సర్వే పూర్తయిందని తాళ్ళపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. భూములు కొలతలు పూర్తయ్యాక, ప్రతీ రైతుకు భూమి యొక్క వివరాలు అందిస్తామని, ఆ తరువాత తేడాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తహశీల్ధార్ పేర్కొన్నారు. మండల సర్వేయర్ సత్యనారాయణ, మలకపల్లి సర్వే టీమ్, విఆర్వో ప్రకాశ్, ప్రవీన్ తదితరులున్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానల పవిత్రతను కాపాడండి. వేసిపీ నాయకులు డిమాండ్

**మంత్రాలయం,ఏప్రిల్ 4 నీలగిరి వార్త**

రామాపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మంత్రాలయం మండల కేంద్రంలోనీ పాత ఊరిలో వెలసిన శ్రీ వెంటేశ్వర స్వామి దేవాలయం దగ్గర వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకునీ నారికేళాలు సమర్పించి బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాలని బీఆర్ నాయుడును ఛైర్మెన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి , అల్లింగప్ప ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి నాయకులు మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, శంకర్ స్వామి, వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, వీరేష్ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజధాని అమరావతికి దీప హారతులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధాని గా అమరావతి బిల్లుపార్లమెంట్లో ఆమోదం పొందిన సందర్భంగా తాళ్లపూడి మండలం, అన్నదేవరపేట గ్రామంలో శనివారం టిడిపి యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ప్రజలు ఇంటి ముందు దీపాలు వెలిగించి రంగవల్లులు వేసి మన రాజధాని మన అమరావతిని నినాదాలు చేశారు. సత్యేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 5 కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు



## ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శనివారం ఎంపీడీవో టీబీవి రవణ అధ్యక్షతన గ్రామ ప్రత్యేక అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్సులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయుడు జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి హాజరయ్యారు. కొవ్వూరు మండలం 16 పంచాయతీలకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు ఈ సమావేశం లో ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు రాబోవు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య లేకుండా వెంటనే పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించుట జరిగినది. పంచాయతీ రాజ్ చట్టం 143 (4) లో సర్పంచ్ స్థానే ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించవలెనని తెలియజేయడం జరిగినది. ప్రతీ నెల జరగబోవు సమావేశం లో అన్ని శాఖల సమన్వయముతో సమిష్టి గా కలిసి పని చెయ్యవలెనని సూచించుట జరిగినది. కొవ్వూరు మండలం పంచాయతీ ప్రత్యేక అధికారులు ఐ. పంగిడి, నందమూరు కుమారదేవం, తోగోమ్మి,ఎంపీడీవో టీబీవీ రమణ దొమ్మేరు, వేములూరు, మద్దూరు ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ పసివేదల, పెనకనమెట్ట, కాపవరం డిప్యూటీఎంపీడీవో (పి ఆర్ ఆర్ డి) బివిఎస్ఎన్ కెఎస్ ప్రకాష్ రావు వాడపల్లి ఆర్డబ్ల్యూఎస్ ఏఈవి సతీష్ సీతంపేట, మద్దూరు లంక సిడిపిఓ కె నాగలక్ష్మి ఆరికిరేవుల చిడిపి అగ్రికల్చర్ ఏవో ఎం గంగాధర్ ధర్మవరం ఉద్యాన శాఖ అధికారి డి సుధీర్ కుమార్ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో , గ్రామ ప్రత్యేక అధికారులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






## టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ని తొలగించాలి తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు స్త్రీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వ్యక్తి వ్యసనపరుడు అయినటువంటి బి ఆర్ నాయుడు ను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవి నుండి తక్షణమే తొలగించాలని కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకటరావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం కొవ్వూరు పట్టణంలోని 12వ వార్డు నందు వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు స్త్రీల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ, నీచికరమైన పనులను చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ఇటువంటి వారు చేతిలో పెట్టి నాశనం చేయొద్దని కోరారు తక్షణమే తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవి నుండి బి ఆర్ నాయుడును తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షులు జొన్నపొట్టి పోశరాజు, కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం కొవ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంపాటి సురేష్, రొట్టెల భాస్కరరావు, దేవగుప్తాపు లక్ష్మణరావు, కౌన్సిలర్ మద్దిపట్ల సాయి గీత, కవల నాగేశ్వరరావు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ని తొలగించాలి తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**




కొవ్వూరు స్త్రీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వ్యక్తి వ్యసనపరుడు అయినటువంటి బి ఆర్ నాయుడు ను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవి నుండి తక్షణమే తొలగించాలని కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకటరావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం కొవ్వూరు పట్టణంలోని 12వ వార్డు నందు వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు స్త్రీల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ, నీచికరమైన పనులను చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ఇటువంటి వారు చేతిలో పెట్టి నాశనం చేయొద్దని కోరారు తక్షణమే తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవి నుండి బి ఆర్ నాయుడును తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ పరిశీలికులు గొందేసి శ్రీనివాస్ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షులు జొన్నపొట్టి పోశరాజు, కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం కొవ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంపాటి సురేష్, రొట్టెల భాస్కరరావు, దేవగుప్తాపు లక్ష్మణరావు, కౌన్సిలర్ మద్దిపట్ల సాయి గీత, కవల నాగేశ్వరరావు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళారుల పాలవుతున్న రైతుల కష్టం


కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీడీపీ డిమాండ్

హుజూర్ నగర్ ఆర్డీవోకు వినతి పత్రం అందించిన టిడిపి నేతలు

టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్.

నీలగిరి వార్త హుజూర్ నగర్

రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు గిటుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ తన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి కి అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి కోతలు ప్రారంభమై 20 నుంచి 40 శాతం వరకు వరి కోతలు కోయడం అయిపోయాయని, అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇదే అదునుగా భావించి మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,మద్దతు ధర వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండవ వెంకటేశ్వర్లు గౌడ్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, పార్టీ సీనియర్ నాయకులు ఎం. వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో

దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యులపై నమ్మకం కలిగే విధంగా వైద్యులు పనిచేసే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి రోగులతో మాట్లాడి అక్కడి వసతుల గురించి అడిగి తెలుకున్నారు మరియు సంబందిత వైద్యులతో ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స అందించాలని మరియు ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రముగా ఉంచాలని రికార్డులను అందుబాటులో ఉంచాలని సంబందిత వైద్యాధికారులకు ఆదేశించినారు. వైద్యులు సమయపాలన పాటించాలని మందులు అందుబాటులో ఉంచే విధంగా ఆసుపత్రి ఆవరణం పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి కాలం ఎండ తీవ్రతకు వడదెబ్బలు కొట్టి వచ్చేటువంటి రోగులకు చికిత్స నిమిత్తం అన్ని రకాల వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు డాక్టర్ శంకర్ నాయక్ డాక్టర్ మద్ది విజయ్ కుమార్ డాక్టర్ మోతిలాల్ ఆసుపత్రి సిబ్బంది నరేష్ గుండు లు ఉన్నారు.



# సూర్యాపేట లో రగ్బి పోటీలు నిర్వహించడం హర్షణీయం

ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా రగ్బి అసోసియేషన్ ఆధ్వర్యంలో రగ్బి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలో రాష్ట్ర స్థాయి రగ్బి పోటీలు నిర్వహించడం హర్షనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. కుడకుడ క్రికెట్ మైదానంలో శనివారం, ఆదివారం జరుగనున్న రగ్బి పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రగ్బి పోటీలు అమెరికా, యూరప్ దేశాల్లో ప్రత్యేకంగా ఆడే ఆటలని అటువంటి ఆటలను సూర్యాపేట లో నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. వేసవికాలం కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తాను విదేశాల్లో ఉద్యోగం చేసినప్పుడు క్రీడల్లో పాల్గొనేవాడినని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సీఎం కప్ పోటీలను తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించారని, అటువంటి ముఖ్యమంత్రి లభించడం మన అదృష్టం అని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, గెలుపోటములను స్ఫూర్తితో తీసుకొని ఆడాలని ఆయన అన్నారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్, గుణగంటి హేమ సతీష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి,, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అంజలి, నాయకులు అక్కినపల్లి జానయ్య, రాచకొండ శ్రీనివాస్ , ఆలేటి మాణిక్యం, దివ్య, నిర్వాహకులు తరుణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆదిత్య, జగన్, ఆంథోని, మహేందర్ పాల్గొన్నారు



# గ్యాస్ కష్టాలను అధిగమించిన ఇడ్లీ బండి వ్యాపారి

కట్టెల పొయ్యిని తయారు చేసిన వ్యాపారి

బల ఈ టిఫిన్ సెంటర్ అంటున్న టిఫిన్ ప్రియులు

ఇడ్లీ దోశ కట్టెల పొయ్యితో

గ్యాస్ ఖర్చు ఆదా ..కట్టెలతో

రుచికరమైన తిను పదార్థాలు

తానే స్వయంగా తయారుచేసి

నలుగురికి ఆదర్శంగా నిలిచిన ఇడ్లీ బండి వ్యాపారి శేఖర్

దేవరకొండ నీలగిరి వార్త

నానాటికి మార్కెట్లో గ్యాస్ కొరతలు భరించలేక వినుతంగా ఆలోచించాడు ఓ ఇడ్లీ బండి వ్యాపారి. దేవరకొండ పట్టణానికి చెందిన గుర్రం శేఖర్ టిటిడి కళ్యాణ మండపం ప్రక్కన 20 ఏళ్లుగా ఇడ్లీ దోశ బండి వ్యాపారం చేస్తున్న గుర్రం శేఖర్ గ్యాస్ కొరతలను అధిగమించడం కోసం తానే స్వయంగా ఇడ్లీ దోశ లు తయారు చేయడానికి కట్టల పొయ్యిని తయారు చేసి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. శేఖర్ ఐడియాను పలువురు శభాష్ అంటున్నారు. గత కొంతకాలంగా యుద్ధంతో జరుగుతున్న గ్యాస్ కొరత ఏర్పడడంతో వ్యాపారాన్ని కొనసాగించలేక ఇబ్బందులు పడ్డాడు. డెమోస్టిక్స్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడం కమర్షియల్ సిలిండర్ ఉపయోగిస్తే అధికారులు సీజ్ చేయడంతో ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యిని



తయారు చేయడానికి కేవలం వారం రోజులు సమయం పట్టిందని తెలిపారు. అందుకు సంబంధించిన ముడి సరుకులు అన్నీ కూడా కొనుగోలు చేసుకుని స్వయంగా ఆయననే కట్టెల పొయ్యిని తయారుచేశాడు. నేడు ఎవరికైనా అవసరం ఉందంటే కూడా తానే తయారు చేసి ఖరీదుకు అందిస్తానని తెలుపుతున్నాడు. ఏది ఏమైనా చిరు వ్యాపారస్తులకు నేడు కట్టెల పొయ్యితో వ్యాపారాన్ని కొనసాగించవచ్చని శేఖర్ రుజువు చేశారు.

# పేదలకోసం కాంగ్రెస్ తెచ్చిన చట్టాలకు తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వం





ఎరగాని నాగన్న గౌడ్ రాష్ట్ర కార్యదర్శి

దేవరకొండ నీలగిరి వార్త

బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐఎన్టీయుసి కార్మికుల పక్షాన పోరాడుతుందని నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు పొట్టెపాక మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ మరియు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత లు మాట్లాడుతూ. 2000-2004 వరకు భారతదేశంలో అనుకున్న స్థాయిలో వర్షాలు లేక దేశ రైతాంగం మరియు ఇతర కార్మికులు ఇబ్బంది పడుతున్న తరుణంలో అప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోనియా గాంధీ నేతృత్వంలో దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా ఉపాధి లేని ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ పేదలకు ఆసరాగా నిలుస్తున్నది అయితే ఇప్పుడు ఉన్న మోడీ ప్రభుత్వం ఈ పథకం పేరు మార్చడమే కాకుండా పని దినాలను తగ్గిస్తూ మరియు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల భారం మోపడం సరికాదన్నారు. ఇలాంటి చట్టాలను తీసుకువచ్చనందుకు మా కాంగ్రెస్ అనుభంద సంఘంతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ ఛైర్మెన్ పున్న శైలజ - వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, జిల్లా లీగల్ అడ్వాయిసర్ అంబటి వెంకన్న, జిల్లా కార్యదర్శి నారోజు సైదా చారి, 327 ఎలక్రిసిటీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరంజన్ అలీ, దేవరకొండ పట్టణ కౌన్సిలర్లు సాయి చందు, అజయ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ ఇలియాస్, తాపీ కార్మికుల సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు సిరమోని రాములు, ఎంఏ ఫసి, అంకూరి శేఖర్, కామోజు విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఈస్టర్ వేడుకల ర్యాలీ






దేవరకొండలో భక్తిశ్రద్ధలతో 'రన్ ఫర్ జీసస్ - 2026'

వేలాదిగా తరలివచ్చిన క్రైస్తవ సోదరులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో 'రన్ ఫర్ జీసస్-2026' కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా, భక్తిప్రద్ధలతో జరిగింది. ఆరాధన టీవీ, ఎటివి ఓమ్నీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యేసుక్రీస్తు మహిమను చాటుతూ సాగింది.దేవరకొండ మున్సిపాల్ ఛైర్పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు..ఈ వేడుకలకు బ్రదర్ ఇరిగి సొలొమోన్ రాజ్,రెవ. డా॥ కోనేరు ప్రభు ప్రసాద్, ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవాళి పాప విమోచనం కోసం యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి, సిలువపై ప్రాణత్యాగం చేసి, తిరిగి మూడవ రోజున పునరుత్థానుడయ్యారని పేర్కొన్నారు. ఈ ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ ద్వారా క్రీస్తు ప్రేమను, శాంతిని చాటిచెప్పడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొని సంఘీభావం తెలిపారు:ముఖ్య అతిధిలు బిజిలి అంకులమ్మ యాదయ్య, హన్మంత్ సాయి చంద్ర పాల్గొన్నారు..కార్యక్రమంలో పాస్టర్ క్రిస్టోఫర్, పొన్నం ప్రభు, పాస్టర్ సురేష్, పాస్టర్ కిరణ్ కుమార్, పాస్టర్ డేవిడ్ రావు, పాస్టర్ జీవన్ పాల్, పాస్టర్ డేవిడ్, వై. సామెల్, భిక్షమయ్య, గౌతమ్ రాజ్, విజయ్, పింగళి రాజ్, శాంతి ప్రభు, మోహన్ రాజ్, కౌన్సిలర్ అంకులమ్మ యాదయ్య హనుమంతు వెంకటేష్ గౌడ్, మరియమ్మ, విమల, ఆనంద్, మల్లేష్, నవీన్, ప్రకాష్, తార, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.వేలాది మంది క్రైస్తవ భక్తులు మరియు యువత పాల్గొన్న ఈ ర్యాలీతో దేవరకొండ పురవీధులన్నీ క్రీస్తు నామస్మరణతో మారుమోగాయి. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ విద్య చేరువ కావాలి

నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

ఘనంగా హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 04

మునగాల:నగరాలకు దీటుగా విద్యా ప్రమాణాలతో కోదాడలో హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ గర్ల్స్ స్కూల్, కాలేజ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. శనివారం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన పాఠశాల ప్రథమ వార్షికోత్సవానికి వారు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు గత మూడు దశాబ్దాలకు పైగా నైతిక విలువలు,క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని అన్నారు. వారి బాటలోనే ముత్తినేని పృథ్వీ రమణరావు సామాజిక దృక్పథంతో ఈ విద్యాసంస్థను స్థాపించి, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, భరత రావు లు మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థుల్లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దాని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,



# ఆర్యవైశ్య స్మశాన వాటిక మోటర్ మరమ్మతులు చేయించిన కౌన్సిలర్

మరమ్మతులకు గురైన 5 హెచ్ పి మోటర్

వైన్డింగ్ చేసి నీటి సరఫరా

రాత్రి సమయంలో సైతం పనులు

యధావిధిగా నీటి సరఫరా జరిగే విధంగా చూసిన కౌన్సిలర్

వార్డు ప్రజల ప్రశంసలు అందుకుంటున్న కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదవ వార్డు పరిధిలోని పేటచెరువు వెంట ఉన్న ఆర్యవైశ్య స్మశాన వాటికలో నీటి మోటర్ గత రెండు రోజుల క్రిందట మరమ్మతులకు గురైంది. వెంటనే స్పందించిన ఐదవ వార్డు కౌన్సిలర్ నేనావత్ సుకన్య సేవ్యానాయక్ శనివారం తర్వితగతిన మున్సిపల్ అధికారుల తో 5హెచ్ పి మోటార్ రిపేరింగ్ , వైండింగ్ నూతన మెటీరియల్ ని అందించి నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. ఈ నీరు నర్సర్ల బాయి తండకు చేరుకుంటుందని ఆమె తెలిపారు. ఎండాకాలం దృష్ట వార్డు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. రాత్రి సమయంలో సైతం పనులు చేపట్టి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూసిన కౌన్సిలర్ చర్యల పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## మానవత్వం చాటుకున్న కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్. వేపూరి తిరుపతమ్మ,సుధీర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 4**

మునగాల:ప్రజాసేవ చేయటంలో ఎప్పుడు ముందుండే కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మరోకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటలకు విజయవాడ నుండి హైదరాబాద్ వైపుకు వాటర్ బాటిల్ ల లోడుతో వెళ్తున్న మినీ ట్రాలీ వాహనం మునగాల మండలం ముకుందాపురం గ్రామం వద్ద ఒకసారిగా వెనకటేరు పగిలి పోవడంతో ట్రాలీ అదుపుతప్పి బోల్తా కొట్టింది,మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ తనిఖీ లో భాగంగా అటువైపుగా వెళ్తున్న మార్కెట్ చైర్ పర్సన్ పడిపోయిన ట్రాలీని స్వయంగా అక్కడున్న వాహనదారులు స్థానికుల సహాయంతో బోల్తా కొట్టిన వాహనాన్ని లేపి రోడ్డు పక్కకు జరిపి చల్లాచదురుగా హైవేపై పడ్డ వాటర్ బాటిల్ కటన్ లను తీసివేసి రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు ప్రమాదంలో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అతనికి ధైర్యం చెప్పారు మహిళా చైర్మన్ అయినప్పటికీ రాత్రి వేళలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయటం పట్ల అక్కడున్న స్థానికులు వాహనదారులు చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్, ల ను అభినందించారు.




# అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 04**

మునగాల: మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలోఉన్న అంగన్వాడీ కేంద్రంలో,గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన.. ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీని ఏర్పాటు. చేయడం జరిగింది,ఈసందర్భంగా సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. బాలింతలు గర్భిణీలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారం మరియు పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని... .. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని .. అంగన్వాడి సెంటర్లకు. కావలసిన ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా. .. గర్భిణీలకు బాలింతలకు. మంచి పౌష్టికాహారాన్ని అందిస్తుందని అలాగే చిన్న పిల్లలకు గుడ్లు బాలామృతం తదితర ఆహారాన్ని అందిస్తూ.పిల్లలకు చిన్నతనం నుంచే.మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.అలాగే గ్రామంలో ఉన్న. ప్రైమరీ హై స్కూల్.ను. బలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను.రెండు జతల బూట్లను ఉచితంగా అందించడంతోపాటు అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తుందని కావున నర్సరీ నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను ఇతర ప్రైవేటు పాఠశాలలకు. పంపి వేల రూపాయల ఫీజులను కట్టి ఆర్థికంగా నష్టపోకుండా ఇలా ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఉన్నతమైన. విద్యను. అందించేందుకు కృషి చేయాలని....అలాగే. గ్రామస్తులు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్ కు. వెళ్లి ఉచిత వైద్యం మరియు



అవసరమైన మందులను పొందాలని నేడు ప్రైవేటు కార్పోరేట్ హాస్పిటల్ కి దీటుగా.ప్రభుత్వ హాస్పిటల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని.నాడు నేను రాను బిడ్డ. సర్కారు దవాఖానకు. అన్నారు నేడు మేము పోము బిడ్డ ప్రైవేట్ దవాఖానకు అనే పరిస్థితి ఉందని ప్రతి ఒక్కరు ప్రైవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే నాణ్యమైన విద్య వైద్యమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాలవెంకటేశ్వర్లు, అంగన్వాడి కార్యకర్త ఉమా. ఏఎన్ఎం రమణ ఆశాకార్యకర్త అంగన్వాడి ఆయా. గ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బిజెపి పార్టీ మండలఅధ్యక్షులు మైలార్ శెట్టి నాగేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 04**



మునగాల:కేంద్ర ప్రభుత్వ పథకాల లో భాగంగా మూడు నెలల రేషన్ బియ్యాన్ని పేద ప్రజలు సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మైలర్ శెట్టి నాగేశ్వరరావు అన్నారు, శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకేసారి ఏప్రిల్, మే, జూన్, మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం పట్ల హర్షంవ్యక్తం చేశారు.

## అత్యాధునిక వసతులతో రుద్రంగి కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

హైదరాబాద్ తరహాలో అత్యాధునిక వసతులతో, సకల సౌకర్యాలతో సూర్యాపేట లో జాతీయ రహదారి పై పిల్లలమర్రి స్టేజి వద్ద నిర్మాణం చేసిన రుద్రంగి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డు పిల్లలమర్రి స్టేజి సమీపంలో రుద్రంగి ఏసీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం కన్నులపండువగా జరిగింది. . నిర్వాహకులు రుద్రంగి సురేష్ మంజుల మాట్లాడుతూ పార్కింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్, అత్యాధునిక సౌకర్యాలతో అన్ని వసతులు కల్పించామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి అర్చకులతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ను ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణము తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎల్గూరి రజితవీరయ్య గౌడ్, గునగంటి హేమసతీష్, గండూరి శంకర్, గండూరి ప్రకాష్, పెద్దిరెడ్డి రాజా, కక్కిరేణి శ్రీనివాస్, కక్కిరేణి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి గణేష్, మాజీ కౌన్సిలర్ చల్లమల్ల నర్సింహ, , నిమ్మల శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, చల్లా లక్ష్మీకాంత్, సవరాల సత్యనారాయణ, అప్పం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.









# రజాకార్ల రాచరిక దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించడంలో కమ్యూనిస్టులతో పాటు వారికి అండగా నిలబడిన అనసూయ,, సేవలు మరువలేనిది

ఆశయ వారధి కామ్రేడ్ అనసూయ

వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త ఏప్రిల్ 04**

నాడు తెలంగాణలో నైజాం పాలనపై తిరగబడ్డ ప్రాంతాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాది ప్రత్యేక చరిత్ర. రజాకార్ల రాచరిక దోపిడీ, దౌర్జన్యాలను ఎదిరించడంలో కమ్యూనిస్టులతో పాటు వారికి అండగా నిలబడిన ప్రజల పాత్ర మరువలేనిది. ఈ పోరాటంలో నాయకులే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా అనేక నిర్భందాలకు గురికావాల్సి వచ్చింది. ఆ పోరాటంలో ముందుభాగాన నిలబడ్డ వారిలో కామ్రేడ్ మేదరమెట్ల సీతా రామయ్య–అనసూయ దంపతులను చెప్పుకోవచ్చు. హుజూర్‌నగర్ పాత తాలూకా రంగాపురంలోని ధనిక రైతు కుటుంబంలో జన్మించిన అనసూయ తుదిశ్వాస వరకు అట్టడుగు వర్గాల, పీడిత జనం కోసమే నడిచింది. సీతారామయ్యకు వెన్నంటే ఉండి చంద్రునికో నూలుపోగులా విప్లవ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించింది.

1944లో కామ్రేడ్ సీతారామయ్యతో వివాహం జరిగేనాటికి అనసూయకి రాజకీయాలు తెలియవు.కానీ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, సాగిన నిర్బంధం ఆమెపై ప్రత్యక్ష ప్రభావం చూపింది. రైతాంగ పోరాటంలో దళ నాయకుడిగా పనిచేస్తున్న కామ్రేడ్ సీతారామయ్యపై తీవ్రమైన నిర్బంధం కొనసాగుతున్న కాలంలో ఆయన రహస్య జీవితం గడపవలసి వచ్చింది. ఆ కాలంలో కామ్రేడ్ అనసూయ రంగాపురం తన తల్లిగారి ఇంట్లో ఉండేది. అక్కడ కూడా తీవ్రమైన నిర్బంధం వచ్చింది.అనేకసార్లు పోలీసు మిలిటరీ ఆ ఇంటిని దోపిడీ చేశారు.అనసూయతో పాటు అమ్మమ్మ రాఘవమ్మ తల్లి ఎర్రమ్మలను విపరీతంగా కొట్టి అనేక చిత్రహింసలకు గురిచేశారు.తల వెంట్రుకలు తీసి గుండు కొట్టించారు. అయినప్పటికీ అనసూయలో ధైర్యం సడలలేదు. అనేక ఇబ్బందులను, అవమానాలను భరించింది. కమ్యూనిస్టు రాజకీయాలతో మమేకం కావడంతో కలిగిన చైతన్యమిది.కులం పట్టింపులు అంటరానితనం,అసమానతలు లాంటివి విపరీతంగా రాజ్యమేలుతున్న రోజుల్లో ఆమె వాటిని వ్యతిరేకించి, అన్ని బంధుత్వాల కన్నా రాజకీయ ఐక్యతే బలమైనదిగా నమ్మింది. నిర్బంధాలు, ఆర్థిక ఇబ్బందులను ఏనాడు లెక్కచేయలేదు.అన్నిటికి మించి ఆమెతో కమ్యూనిస్టు రాజకీయాలు విప్లవ పోరాటాలు పెనవేసుకోవడంతో కారుచీకటిలో కాంతిరేఖలా సీతారామయ్యకు ఎల్లవేళలా అండగా నిలిచింది. తుదిశ్వాస వరకు ధైర్యసహసాలతో ముందుకు సాగింది. సాయుధ పోరాట విరమణ అనంతరం ఉద్యమాల్లో కామ్రేడ్ మేదరమెట్ల సీతారామయ్య అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పార్టీ నాయకత్వాన సాగిన లింగగిరి, హుజుర్‌నగర్, అగ్రహారం గ్రామాల్లో జరిగిన భూపోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు భూములు పంచారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో ముఖ్యంగా



మార్క్సిస్టు పార్టీ పైన తీవ్రమైన నిర్బంధం సాగింది. ఎంతోమంది నాయకులను హత్య చేశారు.ఇలాంటి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్న రోజుల్లో శత్రు శిబిరాలను గడగడలాడించిన వ్యక్తి సీతారామయ్య. ఆయన పేరు వింటేనే శత్రువుల గుండెల్లో దడ పుట్టేది. పార్టీపై నిర్బంధం వచ్చినప్పుడల్లా పార్టీ క్యాడర్ రోజుల తరబడి సీతారామయ్య ఇంట్లో తలదాచుకునేవారు. కామ్రేడ్ అనసూయ అందరితో మమేకమై కష్టాల్లో ఉన్న క్యాడర్‌కు (కార్యకర్తలకు నాయకులకు) ధైర్యాన్ని నూరిపోసేవారు. వారికి భోజనం పెట్టేవారు. ఆమె ధన్యజీవి. సంపూర్ణమైన విప్లవ జీవితం గడిపారు.ఆమెకు నలుగురు కూతుళ్లు. ఆడపిల్లలని ఆమె ఏనాడు కలత చెందలేదు. వారంతా ఇప్పుడు ప్రయోజకులయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కూడా అనసూయ నిరాకరించారు. ఆమె నీతి, నిజాయితీ, నిబద్ధత, ధైర్య సాహసం, చివరికంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)గా జీవించటమే అనసూయలో ఉన్న గొప్ప లక్షణం. ఆమె కొంతకాలంగా అనారోగ్యానికి గురై 25 మార్చి 2026 న తుదిశ్వాస విడిచారు. నేడు వెలిదండలో సంతాప సభ సందర్భంగా ఆమెను స్మరించుకోవడం, ఆమె ఆశయబాటలో ముందుకు సాగడమే అనసూయకిచ్చే నిజమైన నివాళి.ములకలపల్లి రాములు(వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు)

## కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 04**



మునగాల:కోదాడ బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చే శనివారం కోర్టు ఆవరణలో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు,సహాయఅధికారి మాధవరపు రామకృష్ణ లు ప్రమాణ స్వీకారం చేయించారు.అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,సంయుక్త కార్యదర్శి షేక్ జాని పాషా, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస నాయుడు,కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు,క్రీడలు ఃసాంస్కృతిక కార్యదర్శి వెంకటాచలం,మహిళా ప్రతినిధి వి. ధనలక్ష్మి,ఈసీ సభ్యులు షేక్ రంజాన్ బాషా, టి.సీతారామరాజు, బి. దుర్గ, పి. హేమలత, షేక్ నాగుల్ పాషా, పి. హనుమంతరావు, బి. శ్రీనివాసరావు, సి.హెచ్. పెద్దబ్బాయ్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, పలువురు న్యాయవాదులు శాలువా పూల బొకేలతో అభినందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతన కోర్టు భవనం త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేయడంతో పాటు న్యాయవాదుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# చెడువుమాధారంలో పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ.

## మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ..

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల పనులను శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. మండలం లోని చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్స్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత చెరువుమాదారం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభం కు సిద్ధంగా ఉంటాలని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హస్పిటల్ వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. అనంతరం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తసిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు... వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హస్పిటల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కె.రాజశేఖర్ యం యర్రయ్య, మండల పంచాయతీ అధికారి 4వ, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కె.రాజేష్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

## జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 4:

2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతి ప్రవేశాలు, 7 నుండి 10వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి పుకార్లు గమనించినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం అందించాలని తెలిపారు. టీజీ మోడల్ స్కూల్ కారేపల్లి, జెడ్పీఎస్ఎస్ కారేపల్లి, టీజీ మోడల్ స్కూల్ టేకులపల్లి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి వెల్లడించారు.

# ఎంపీ రవిచంద్ర పరామర్శ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 4:

ఇటీవల అనారోగ్యానికి గురై.. ఖమ్మం నగరంలోని స్థంభాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల భాస్కర్ రావు ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం పరామర్శించారు. ఆయనకు అందుతున్న చికిత్స గురించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడే చికిత్స పొందుతున్న చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన హరిప్రసాద్ ను కూడా పరామర్శించారు. ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకులగాంధీ కూడా ఉన్నారు.



# ఘనంగా ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలను శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరూరి రమేష్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో గ్రేటర్ వరంగల్ లో విలీనమైన గ్రామాలను ముఖ్యంగా 14వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలా అభివృద్ధికి అనేక నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరి రాజశేఖర్, ముడుసు నరసింహ, గంద్రాతి భాస్కర్, పస్తం యాదగిరి, పత్రి రాజా పోషాలు, పత్రి సుభాష్, జంగం రాజు, కొత్తపెల్లి యాదగిరి, బోల్లే సాంబయ్య, ఎండి సలీం, అఫ్జల్, గంద్రాతి నవీన్, పెకటనోజు వీరాచారి, కేతిరి సమ్మక్క, పస్తం నర్సింగం, పున్నం ప్రభాకర్, రవి ప్రసాద్, కొత్తపెల్లి సునీల్, పస్తం రాజేష్, రంగరాజు విజయ, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో బాధితురాలు పద్మ ఆవేదన

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం నరకయాతన

## రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం పై మండిపాటు

ఖమ్మం, నీలగిరి వార్త, ఏప్రిల్ 4:



గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమ్మడి పూడి పద్మ మాట్లాడుతూ తన తండ్రి అమ్మడి పూడి సత్యంకు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని , రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రితో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని, జిల్లాలో బహుశా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఇటువంటి వింత ప్రవర్తన కలిగి ఉండటం విచారకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 'ఇందిరమ్మ' ఇండ్ల పథకాన్ని వర్తింపజేయాలి

సీనియర్ జర్నలిస్టులకు 'పెన్షన్' ఇవ్వాలి
నిలిపిన రైల్వే పాసులను పునరుద్ధరించాలి
డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కమిటీ తీర్మానం
యుద్ధంలో జర్నలిస్టులపై దాడులకు ఖండన

ఖమ్మం, నీలగిరి వార్త, ఏప్రిల్ 4:

ఖమ్మంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇందిరమ్మ' ఇండ్ల పథకాన్ని వర్తింప జేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ పథకం క్రింద మీడియా రంగంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ స్థలాలు మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం ఖమ్మం నగరంలో యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఒక తీర్మానం చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు) ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పథకం క్రింద ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు సాధించేందుకు త్వరలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. అలాగే సీనియర్ జర్నలిస్టులకు 'పెన్షన్' పథకాన్ని అమలు చేయాలని సమావేశం మరో తీర్మానాన్ని ఆమోదించించింది. ఇప్పటికే సీనియర్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలు 'పెన్షన్' పథకాన్ని అమలు చేస్తున్నాయని, బీహార్ రూ. 15,000, మధ్యప్రదేశ్ రూ. 20,000 పెన్షన్ ఇస్తుండగా, అస్సాం, తమిళనాడు, పాండిచ్చేరి వంటి 19 రాష్ట్రాల్లో రూ. 6,000 నుండి రూ. 20, 000 వరకు పెన్షన్ ఇస్తున్నారని, తక్షణమే తెలంగాణలో కూడా జర్నలిస్టులకు 'పెన్షన్' పథకాన్ని అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అంతే కాకుండా 'కరోనా' సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డబ్ల్యూజేఐ కోరింది. పాసులు పునరుద్ధరించేందుకు జిల్లాకు చెందిన 'ఎంపీ'లకు వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించింది. అమెరికా మరియు ఇజ్రాయెల్ ... ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో మీడియా ప్రతినిధులు లక్ష్యంగా మారడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరింది. దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు సమావేశం సంతాపం తెలిపింది.

సంక్షేమం, హక్కుల కోసం నిరంతర పోరాటం : ఎన్.ఎస్.రావు



డబ్ల్యూజేఐ భారతదేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు మరియు వృత్తిపరమైన గౌరవరోసం నిరంతరం పోరాడుతోందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు) అన్నారు. ఈ సమావేశానికి ముందు రావు మాట్లాడతూ మీడియా రంగంలో పని చేస్తున్న విలేకర్లు, ఎడిటర్లు, ఫోటో గ్రాఫర్లు, వీడియో, డెస్క్ జర్నలిస్టులు మరియు ఇతర సిబ్బంది ప్రయోజనాలను కాపాడటానికి ఈ సంఘం ఉద్భవించిందని చెప్పారు. మీడియా సంస్థల్లో మజీథియా వేతన బోర్డు వంటి సిఫార్సుల అమలు కోసం ఒత్తిడి వత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. అలాగే, విలేకర్లకు పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య బీమా మరియు ఇతర సంక్షేమ పథకాలను ప్రభుత్వం నుండి అందేలా చూడడం, ఎల్లో జర్నలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ, వార్తలలో నిజాయితీని మరియు విశ్వసనీయతను కాపాడటమే లక్ష్యంగా యూనియన్ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోకన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జి. నారాయణ రావు, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు

## టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి

ఖమ్మం, నీలగిరి వార్త, ఏప్రిల్ 4:



జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు జిల్లా నూతన అధ్యక్షుడుగా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా అర్వపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్ లను తో పాటు పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా టి.బి.జే.ఎ అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా, కార్యదర్శి కాసోజుశ్రీధర్ , టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్ , కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్ కార్యదర్శి కప్పల మధు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆన్తోటి శ్రీనివాస్ కార్యదర్శి మల్లెల శిల్ప ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్ కార్యదర్శి చెరుకుమల్లి సతీష్ ,మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, నాగకృష్ణ, ఈసీ మెంబర్స్ మామిడాల వీరబాబు, మహమ్మద్ షకిల్ పాషా, లింగాల రామ్మూర్తి, ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామకృష్ణ బాబు, కల్లేపల్లి లింగయ్య, స్వాతి, శివ, జగదీష్ గౌరవ ప్రధాన సలహాదారుడు కొదుమూరి జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

రాజుపేట యందు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట లో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,సమయానికి పూర్తి చేసి 18 నెలలలో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.అలాగే త్వరలో గౌ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం ఆత్మకూరు మండలం గుడేప్పాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనీస మద్దతు ధరగా రూ 2400 చెల్లిస్తు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని, మార్కెట్ యార్డులో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు భరోసా, రైతు బీమా, ఏకకాలంలో రెండు లక్షల లో రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.



## వరంగల్ జిల్లాలో తూకాలు, కొలతలపై ఆకస్మిక తనిఖీలు.

నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు.

**వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త.**



శనివారం వరంగల్ జిల్లాలో జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలలో గ్యాస్ సిలిండర్ల తూకాన్ని తిరిగి తూకం వేసి పరిశీలించారు.తనిఖీలలో భాగంగా గ్యాస్ సిలిండర్ల తూకం సరిగానే ఉన్నట్లు గుర్తించారు. అలాగే తూకం యంత్రాలను సరిచూసి, ముద్ర వేయించుకోకుండా వినియోగంలో ఉంచిన రెండు సందర్భాల్లో కేసులు నమోదు చేశారు.ఇదే సందర్భంగా కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న నూనె ప్యాకెట్ల తూకాలను కూడా పరిశీలించగా అవి సరిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే తూకాలు కొలతలకు సంబంధించిన నిబంధనలు పాటించని వ్యాపారులపై మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల తూకంలో ఏవైనా తేడాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి మనోహర్ సూచించారు.




## పాఖాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన.

### పీసీసీఎఫ్ ,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర అటవీ బలగాల అధిపతి (పీసీసీఫ్ ) చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్ శనివారం పాఖాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ప్రధాన పర్యవేక్షణ అంశాలుపర్యాటక అభివృద్ధి పనులు వరంగల్ మహబూబాబాద్ జిల్లాల్లోని పాఖాల్ బయోడైవర్సిటీ జీవవైవిధ్యం భీమునిపాదం జలపాతం వద్ద జరుగుతున్న ఎకో–టూరిజం అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు.ఆవాసాల రక్షణ: పాఖాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో వన్యప్రాణుల ఆవాసాల రక్షణ మరియు మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.బేస్ క్యాంపుల తనిఖీ: గూడూరు వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలోని పులిమడుగు మడగూడ వద్ద ఉన్న బేస్ క్యాంపులను సందర్శించి, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.పాల్గొన్న అధికారులుఈ పర్యటనలో ఆయన వెంట ఈ క్రింది అధికారులు ఉన్నారు డాక్టర్ డి. భీమా నాయక్ సీసీఫ్ భద్రాద్రి,అనుజ్ డీఎఫ్ఓ వరంగల్,విశాల్ బత్తుల డి ఎఫ్ ఓ మహబూబాబాద్) గూడూరు, మహబూబాబాద్ జిల్లాల ఎఫ్.డి.ఓలు, ఎఫ్ డి ఓ ఎస్ , ఎఫ్.ఆర్.ఓలు ఎఫ్ ఆర్ ఓ ఎస్, అటవీ శాఖ సిబ్బంది.ఈ పర్యటన ద్వారా అడవుల రక్షణ పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.



## 40వ డివిజన్లో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తాం.

స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టుటకు మంత్రి కొండ సురేఖ మేయర్ గుండు సుధారాణి చొరవతో మన డివిజన్ కు నిధులు వచ్చినాయని త్వరలోనే అభివృద్ధి పనులు జరుగుతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు సుభాష్ నగర్ లో ప్రజల విజ్ఞాపన మేరకు కార్పొరేటర్ మరుపల్ల రవి పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించినారు కొన్ని ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని అట్టి వాటిని పునర్నిర్మానం చేయిస్తానని అచట ఉన్న ప్రజలతోఆయన అన్నారు డివిజన్లో నూతనంగా వెలుస్తున్న కాలనీలలో డ్రైనేజీలు పైపులైన్లు కరెంట్ స్థంబములు వేయుటకు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందన్నారు వేసవికాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలి అని కోరినారు పర్యటనలోకార్పొరేటర్ మరుపల్ల రవి వెంట నాయకులు వనం కుమార్, ఆవునూరి రామ్మూర్తి, మరుపల్ల గౌతం, రాంపెల్లి రాజమల్లు, బైరి ఈశ్వరయ్య, అవునురి ఐలేశం ,చిప్ప నాగేశ్వర్, ఎక్కలా దేవి,రాము ద్రౌపతి,సురేష్,చిప్ప సుమన్, రాంపల్లి పండు,గుడిమల్ల రాకేష్, బైరి నరేష్, బైరి వీరేశం, ఎండి మోహిన్, రంగు అఖిల్, నాగపురి శుభ,గుల్ల పెల్లి కర్ణ, పుట్ట బత్తుల స్రవంతి,చిప్ప సామ్రాజ్యం, రంగు విజయ, రాంపల్లి శారదలు ఉన్నారు.



## యుద్ధప్రాతిపదికన డ్రైన్ లలో పూడిక తొలగింపు చేపట్టాలి.

నగర మేయర్ గుండు సుధారాణి.

### 29 వ డివిజన్ రఘునాథ కాలనీ లో ప్రత్యక్ష పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో గల డ్రైన్ లలో పూడిక తొలగింపు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా శనివారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రఘునాథ కాలనీ ప్రాంతం లో కొనసాగుతున్న పూడిక తీత తొలగింపు ప్రక్రియను మేయర్ ప్రత్యక్షం గా పరిశీలన చేసి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా శానిటేషన్ సంబంధిత డ్రైన్ లలో డిసిల్టెషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని ప్రజలు డ్రైన్ లలో ప్లాస్టిక్ బాటిల్ లు చెత్త చెదారం ను వేయకుండా సహకరించి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు మేయర్ సూచించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను సందీప్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన.

రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బిజెపి సిద్ధాంతాలకు, మోడీ ఆశయాలకు కుట్టుబడి ఉంటూ, కార్యకర్తల ఎల్లపుడు అండగా ఉంటూ, వాక్ ఫౌండేషన్ ద్వారా అనేక సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనేక పేద కుటుంబాలను ఆర్థికంగా సహాయం చేస్తూ ప్రజల మన్నలను పొందిన డా,, వన్నాల వెంకటరమణ ని పార్టీ అధిష్టానం ఇటీవల బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధిగా నియమించినారు. అధికారప్రతినిధిగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్ ని వారి స్వగృహానికి వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి ధన్యవాదములు తెలిపి ఆశీస్సులు తీసుకున్న రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణఅనంతరం వారు డాక్టర్ వన్నాల వెంకటరమణను జనసంఘ్ పార్టీ భావజలం నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన వారు అని అభినందిస్తూ, పార్టీ అభివృద్ధి కొరకు కృషి చెయ్యాలని, పార్టీలో చురుకైన పాత్ర పోషించి అభివృద్ధి చెందాలని వారు ఆశీర్వదించారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ గారు పార్టీ కోసం నిరంతరం కృషి చేసి పార్టీని మరిత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు.



## బిజెపి సాంస్కృతిక విభాగం జోన్ ఇంచార్జి గా కొల్లూరి యోగానంద్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం వరంగల్, నల్గొండ, ఖమ్మం జోన్ ఇంచార్జి గా వరంగల్ జిల్లా రంగసాయిపేటకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు కొల్లూరి యోగానంద్ నియమించబడ్డారు. ఈ మేరకు సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలను నాలుగు జోన్లుగా చేశారు. ఈ నాలుగు జోన్ల నుండి ఆరుగురిని నియమించగా వరంగల్ , నల్గొండ, ఖమ్మం జిల్లాల జోన్ కు కొల్లూరు యోగానంద్ ను సాంస్కృతిక విభాగం ఇన్చార్జిగా నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమే కాకుండా భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సాంస్కృతిక విభాగాలు పనిచేస్తాయని ఈ సందర్భంగా కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా తనను జోన్ ఇన్చార్జిగా నియమించినందుకుగాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుకు, చంద్రశేఖర్ జీ , నాగపురి రాజమౌళి గౌడ్ లకు కొల్లూరు యోగానంద్ కృతజ్ఞతలు తెలిపారు.



## పుట్టినరోజు సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పుట్టినరోజు వేడుకల సందర్భంగా వరదన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి కృప ఎల్లప్పుడూ తనపై ఉండాలని ప్రార్థించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.అలాగే తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం.

**వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించాలని ప్రపంచ శాంతిని కాపాడుకోవాలని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవన్ ఎం సి పి ఐ యు వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ, సిపిఎం, ఎం సి పి యు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ట్రేడ్ యూనియన్,రైతు సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి, యువజన సమాఖ్య, ఐక్య ప్రజానాట్యమండలి, బీసీ సామాజిక న్యాయవేదిక సంఘం, జిల్లా నాయకులు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమాసియా దేశాలలో నెల రోజుల క్రితం ప్రారంభమైన యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదని అన్నారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులు రోజురోజుకీ తీవ్రతరం అవుతున్నాయని అన్నారు పశ్చిమాసియా యుద్ధంలో అమాయక ప్రజలు చవిచూస్తున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు అని అన్నారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న దాడులు వాటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై టెహ్రాన్ చేపట్టిన ప్రతిఘటన దాడులలో పాఠశాలలు ఆస్పత్రులు విమానాశ్రయాలు జనావాస ప్రాంతాలలో లక్ష్యంగా పెట్టుకొని యుద్ధం చేస్తుందని అన్నారు దీనివలన వేలాది మంది ప్రజలు చనిపోవడం క్షతగాత్రులై జీవచ్ఛాలుగా మారడమా జరుగుతుందని అన్నారు కాబట్టి ఈ యొక్క యుద్ధ ప్రభావలన భారతదేశంలో పడి ప్రజలు గ్యాస్ కొరతతో పెట్రోలియం నిత్యవసర ధరలు పెరిగి అనేక ఇబ్బందులు దీనివలన భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని అన్నారు కావున ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలని ఏప్రిల్ 7వ తేదీన



ఉదయం 10:30 కు వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు రాజకీయ పార్టీలు వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొని వేలాదిమంది ప్రజానీకంతో ర్యాలీ నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాష్మియా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, ఎం సి పి యూ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐ ఎఫ్ టివి జిల్లా కార్యదర్శి దయాకర్, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, బీసీ సామాజిక న్యాయవేదిక అధ్యక్షులు కెడల ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు రాజన్న, ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రాజ్, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి చుంచు జగదీశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు ఐతం నగేష్, ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి.

**నగర మేయర్ గుండు సుధా రాణి.**

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధా రాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో వివిధ ప్రభుత్వ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను పురోగతిని సమీక్షించి మాట్లాడుతూ వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో ఈ ఈ లు రవికుమార్ మాధవి లత సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ రంగా రావు రవి కిరణ్ సతీష్ సారంగం కార్తీక్ రెడ్డి రోజా రాణి మోజామిల్ ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకై పోరాటం అభినందనీయం

**ఇళ్ల స్థలాల ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు**

**ప్రముఖ యూట్యూబర్ రఘు వెల్లడి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 4:**

అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన హక్కు అయిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో సీనియర్ జర్నలిస్టు టీఎస్ చక్రవర్తి టిడబ్ల్యుజేఎఫ్ యూనియన్ లో జిల్లా అధ్యక్ష హోదాలో అనేక నిరసన, వినతుల కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని అదే ఉద్యమ స్ఫూర్తితో సంతోష్ చక్రవర్తి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం చేపడుతున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రముఖ యూట్యూబర్ రఘు అన్నారు.. సంతోష్ చక్రవర్తి గత డిసెంబర్ నెలలోనే ఆనాటి యూనియన్ ద్వారా ఈ అంశాన్ని లేవనెత్తి... ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్ర నలు దిశల వ్యాపించేలా ఉద్యమ కార్యచరణ మనందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్, మీడియా అకాడమీ చైర్మన్, పలు రాజకీయ పార్టీల జాతీయ స్థాయి నాయకులు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి, ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ కు వినతిపత్రాలు సమర్పించి, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సాక్షాత్తు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి, చక్రవర్తి పనిచేసిన యూనియన్ కు ఆనాడు అందించిన సలహాలు.. సూచనలు.. ప్రభుత్వంతో సంబంధిత మెజిస్ట్రేట్ స్థాయి అధికారులు సమాలోచనలు, సంప్రదింపులు అంశాన్ని ఆనాడే చక్రవర్తితో మమేకమైన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. కొన్ని అనివార్య కారణాల వలన చక్రవర్తి ఆ యూనియన్ పదవికి రాజీనామా చేసినప్పటికీ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం తన పోరాటం కొనసాగుతుందని తెలిపారని యూటూబర్ రఘు స్పష్టం చేశారు. చక్రవర్తి తన 'పదవికి రాజీనామా చేశాను... పోరాటానికి కాదు" అని చెప్పడం జర్నలిస్టుల పట్ల ఉన్న మానవీయతకు నిదర్శనమని ఆయన



పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం వ్యక్తిగత సమస్య కాదని, ఇది మొత్తం జర్నలిస్టు సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే జర్నలిస్టులకు కనీస గృహ భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మేధావులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజాసంఘాల సహకారంతో కొత్త ఉద్యమాన్ని నిర్మించేందుకు చక్రవర్తి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తుంది.

**6 గ్యారంటీలు అమలులో పూర్తిగా విఫలమైంది.**

**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓసిటీ లో ఉన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన "ఆరు గ్యారెంటీలు" అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ కేవలం మాటలకే పరిమితమైన ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగి, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వప్రయోజనాల కోసం పనిచేస్తోందని, వచ్చే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో విస్తృతంగా అవినీతి జరుగుతోందని అన్నారు. అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరుగుతుందని, స్థానిక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం, అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు తక్కెలపల్లి రాజేశ్వరరావు , వన్నాల శ్రీరాములు ,బొడిగె శోభ , సీనియర్ నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, డాక్టర్ ఖాళి ప్రసాద్, రత్నం సతీష్ షా, జలగం రంజిత్, మల్లాడి తిరుపతిరెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం చేనేత మార్క్స్ సంఘముల ప్రతినిధుల సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చేనేత పరిరక్షణ కమిటీ కన్వీనర్ యెలుగు పెద్ద భద్రయ్య అధ్యక్షుతన చేనేత పరిశ్రమ పరిరక్షణ కొరకు సమావేశము జరిగినది. ఈ సమావేశములో చేనేత సంఘముల ప్రతినిధులు మార్క్స్ సంఘముల ప్రతినిధులు పాల్లోన్నారు . ఇటీవల ప్రభుత్వం టెండర్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ శాఖలకు అవసరమగు కార్పెట్లు, బెడ్షీట్లు,టవల్స్ కొనాలని టెండర్ విడుదల చేసినది . దీని వలన చేనేత కళాకారులకు పని లేకుండ పోయి రోడ్డున పడి, ఆత్మహత్యలు జరిగే ప్రమాదము ఉంది . కావున చేనేత సంఘాల ప్రతినిధులు ముక్త కంఠముతో ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతారేకించినారు. కావున వెంటనే టెండర్ విధానాన్ని రద్దు పరిచి, గతంలో మాదిరిగా ప్రభుతరంగ సంస్థ అయిన టెస్కో (టీజీస్కో ) కు ఆర్డర్ ఇచ్చి , రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60,000 మంది చేనేత కార్మికులకు నిరంతరము పని కల్పించాలని కోరుచున్నాము. లేని యెడల అఖిల పక్ష కమిటీగా ఏర్పడి ఆందోళన కార్యక్రమాలు చేసి మా డిమాండ్లను సాదించు కుంటామని తెలిపినారు . ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులు శ్రీ ఈగ మల్లేశం, (మజీ ఖాది మరియు చిన్న పరిశ్రమల బోర్డ్ మెంబర్), శ్రీవన్నాల శ్రీరాములు -జుఇ.మీూ, గుండేటి నరేంద్రకుమార్ -కార్పోరేటర్, చిప్ప వెంకటేశ్వర్లు, సాంబరి సమ్మరావు- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఆడెపు రవీందర్ -జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, వలుసు సుధీర్-బార్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఈట్ స్ట్రీట్ నిర్మాణ పనులలో వేగం పెంచండి.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ / బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**హన్మకొండ లోని వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న పనుల పరిశీలన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ లోని వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న ఈట్ స్ట్రీట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ / బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ నిర్మాణానికి సంబంధించి టెండర్ పూర్తి అయి స్థల పరిశీలన జరిగిన నేపథ్యంలో మార్కింగ్ పూర్తి కావడం జరిగి పనులు ప్రారంభం అయినందున నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని అన్నారు. గ్రీనరీ పనులను పర్యవేక్షించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు కు తగు సూచనలు చేశారు. ఇరిగేషన్ అధికారుల తో మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని ముంపు నకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇందుకోసం మత్తడికు గేట్లు ఏర్పాటుకు ప్రతిపాదించాలని, చేపట్టాల్సిన పూడిక తీత పనులకు సంబంధించి ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ రమేష్ ఈ ఈ రవి కుమార్, ఇరిగేషన్ ఈఈ కిరణ్ కుమార్, డి ఈ లు రాజ్ కుమార్ సారంగం సంతోష్ కుమార్, మధుసూదన్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట రథోత్సవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మూడవ రోజు శ్రీ గోవిందరాజస్వామి రథయాత్ర జేపిఎన్ రోడ్ ,సత్య హాస్పిటల్, గిర్మాజీపేట బొడ్రాయి, కొలవారి వీధి, మారం అపార్ట్మెంట్స్ ,మీదుగా హనుమండ్ల గుడి (కూరగాయల మార్కెట్ బొడ్రాయి) వరకు చేరుకోనుంది , ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యువకులంతా మేము సైతం గోవిందుని సేవలో అనే సంకల్పంతో స్వామివారి రథయాత్రలో సేవలందించారు, పురజనుల వద్దకే ఆ భగవంతుడు వచ్చి అందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని దీవించాలని భావిస్తున్నారు, పూర్వం నగరంలో తెలియని అంటూ వ్యాధితో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ శ్రీమన్నారాయణ డైన గోవిందరాజస్వామి వారిని అభిషేకించిన జలం ప్రజలకు ఇవ్వడం వలన రోగాల బారి నుండి ప్రజలు విముక్తులైనారని అర్చక స్వాములు చెప్పారు, అట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు తోట పూర్ణచందర్, తోట వైద్యనాథ్, ముదిరాజు రథసారథులు, పరిష శ్రీనివాస్, ఆదినారాయణ, సిరబోయిన యాదగిరి, బల్సుకురి గోపి, గుంద్రచందర్, గణే,ష్ చిన్నోడు, యాట వీర ప్రతాప్,కార్తీక్, నర్ర సత్యం, శివ, రాజేష్, మాధవ్ శశి బబ్లు కూరాకుల సత్యం అరుణ్ నవీన్ వన్నాల వేణు రమేష్ రాజు, శిరబోయిన రవీందర్ ,మహేష్, రాజు, బిట్టు, చింతాకుల రాజకృష్ణ, భీష్ కుమార్, సిదుపట్ల శ్రీకాంత్ ,షాబాదు సందీప్, అఖిల్, అక్షయ్, బండి భాస్కర్ ,జాంగో, చెమ్మల రాజేందర్, వేణు, సాగర్, వెంకట్, యల రాజేష్, సంగినేని దేవేందర్, శివ ,చిరు, బల్సూరి రాజు, క్రాంతి, శంకర్ , ఆలయ స్థానాచార్యులు ,ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాయమాటల "పైసా బారిష్": షాద్‌నగర్‌లో ఘరానా మోసం!

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్‌నగర్: నేటి ఆధునిక కాలంలో కూడా మూఢనమ్మకాలు, అత్యాశ మనుషులను ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తాయో చెప్పడానికి ఈ ఘటనే ఒక నిదర్శనం. "డబ్బులు కురిపిస్తాం.. పెట్టిన పెట్టుబడికి ఐదింతలు లాభం తెచ్చిపెడతాం" అంటూ నమ్మించిన ఒక ముఠా, ఒక అమాయక వ్యక్తిని నిలువునా ముంచేసింది.ఆశ చూపిన అదృష్టం!?ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన ఒక వ్యక్తికి ఒక ముఠా పరిచయమైంది. తాము తాంత్రిక పూజలు చేస్తామని, వాటి ద్వారా "పైసా బారిష్" (డబ్బుల వర్షం) కురిపించగలమని వారు అతడిని నమ్మించారు. కేవలం ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే, దానికి ప్రతిఫలంగా ఐదు లక్షల రూపాయలు వస్తాయని ఆశ చూపారు. ఆ మాయమాటలకు లొంగిపోయిన బాధితుడు, అదృష్టం తనను వరించబోతోందని భావించి ఏకంగా 9 లక్షల రూపాయలను సిద్ధం చేసుకున్నాడు.తెల్లవారుజామున సీన్ రివర్స్!?ముఠా సభ్యుల ప్లాన్ ప్రకారం, శుక్రవారం తెల్లవారుజామున బాధితుడు షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్కే వెంచర్ వద్దకు చేరుకున్నాడు. తన వెంట తెచ్చిన 9 లక్షల రూపాయల నగదును ఆ ముఠా సభ్యులకు చూపిస్తుండగా, ఊహించని మలుపు చోటుచేసుకుంది. తాము పోలీసులమని చెబుతూ మరికొంతమంది వ్యక్తులు అక్కడ ప్రత్యక్షమయ్యారు.
నకిలీ పోలీసుల ఎంట్రీ - నిలువు దోపిడీ!?"ఇక్కడ ఏం జరుగుతోంది? ఈ డబ్బు ఎక్కడిది?" అంటూ హడావుడి చేసిన ఆ నకిలీ పోలీసులు, బాధితుడి వద్ద ఉన్న 9 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకుని క్షణాల్లో అక్కడి నుండి



మాయమయ్యారు. అటు తాంత్రికుల మాటలు నమ్మి, ఇటు పోలీసులమని వచ్చిన వారిని చూసి షాక్‌కు గురైన బాధితుడికి, అసలు విషయం అర్థమయ్యేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది.?పోలీసుల విచారణ?సర్వస్వం కోల్పోయిన బాధితుడు చివరకు షాద్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. పూజల పేరుతో నమ్మించిన వారు, పోలీసుల పేరుతో వచ్చిన వారు అందరూ ఒకే ముఠాకు చెందిన వారా? లేక మరేదైనా కుట్ర ఉందా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మానవత్వానికి నిదర్శనంగా చలివేంద్రం నిర్వహణ







**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

సమాజ సేవలో రాజకీయ నాయకుల పాత్ర కేవలం పదవులకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలోనూ ఉండాలని నిరూపిస్తున్నారు బీజేపీ జిల్లా నాయకుడు శ్రీనివాస్ చారి. షాద్‌నగర్ సమీపంలోని పోచమ్మ గుడి వద్ద ఆయన ఏర్పాటు చేసిన చలివేంద్రం స్థానిక ప్రజలకు మరియు బాటసారులకు ఎంతో ఊరటనిస్తోంది. కార్యక్రమ విశేషాలు:?ఘనంగా ప్రారంభం:బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మరియు బండారి రమేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.?ఏడేళ్లుగా కొనసాగుతున్న యజ్ఞం:శ్రీనివాస్ చారి గారు 2016 సంవత్సరం నుండి ఎక్కడా విరామం లేకుండా, ప్రతి ఏటా వేసవి కాలం రాగానే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూనే సామాజిక బాధ్యతను మరువకుండా ఆయన చేస్తున్న ఈ కృషిని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. సదుపాయాలు:ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులకు కేవలం నీరు మాత్రమే కాకుండా, శరీరానికి చలవనిచ్చే మజ్జిగను కూడా ప్రతిరోజూ పంపిణీ చేస్తున్నారు. ఇది సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు పెద్ద ఊరటగా మారింది.?ముఖ్య నేతల సందేశం:?నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సేవ చేయాలనే తపన ఉన్నవారు ఏ రంగంలో ఉన్నా తమదైన ముద్ర వేస్తారని పేర్కొన్నారు.?నిరంతర సేవ: పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్న శ్రీనివాస్ చారి, ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం గొప్ప విషయమని అన్నారు.యువతకు పిలుపు: కేవలం నాయకులే కాకుండా, యువత కూడా సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పాల్గొన్న ప్రతినిధులు:?ఈ సేవా కార్యక్రమంలో వంశీ కృష్ణ, ఈస్నాథ్ శ్రీనివాస్, ఏలుకుర్తి నారాయణ, ఈశ్వరయ్య సార్, సుధాకర్ అప్పా, శివశంకర్, సుధాకర్, రాఘవేందర్, హరిష్ ముదిరాజ్, చంటి వీరప్ప, శివకృష్ణ, వివేక్, మణికంఠ, అభి తదితరులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. ముగింపు:ఎండలు మండిపోతున్న ఈ సమయంలో, బాటసారుల గొంతు తడపడం అనేది పరమార్థంతో కూడిన పని. శ్రీనివాస్ చారి చేస్తున్న ఈ నిరంతర సేవ ఇతరులకు స్ఫూర్తిదాయకం.

# కూకట్ పల్లిలో బండి రమేష్ చే 3,94,000 ల ముఖ్యమంత్రి సహాయనిది చెక్ ల అందజేత..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ని వివిధ కాలనీల కి చెందిన ప్రజలకి సి ఎం సహాయ నిధి చెక్ పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు. 1) ఫతేనగర్ కి చెందిన మొహమ్మద్ సబ్బజ్ ఖాన్ కి 41,000/- 2) బాలనగర్ డివిజన్ కి చెందిన పూర వీరేశం గౌడ్ కి 60,000, 3) మూసాపెట్ డివిజన్ కి చెందిన పందులోలు స్వాతి కి 60,000/- రూపాయల చెక్ 4) కూకట్పల్లి కి చెందిన లులకపు వినయ్ కి 60,000/- 5) బాలనగర్ డివిజన్ కి చెందిన తన్నీరు అంజయ్య కి 60,000/ 6) మూసాపేట్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ సిరాజ్ కి 60,000/- 7) బాలనగర్ డివిజన్ కి చెందిన కాసుల ప్రమీల 53,000/- రూపాయలచెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి అర్జీ పెట్టుకోవడం జరిగింది. 3,94,000/-రూపాయల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయిన అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా వారికి శనివారం రోజున శ్రీ హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నియోజక వర్గం ఇంచార్జీ బండి రమేష్ కి, కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ,పులి శివకుమార్ గౌడ్ ,గోపాల్ చౌదరి, రంగమోహన్ ,అక్బర్ ,ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్



# ఎక్మామిడి గ్రామంలో. హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి

## జాతర ఉత్సవాలు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**




ఎక మామిడి గ్రామంలో ఉర్స్ జాతర ఉత్సవాలను కమిటీ మైనార్టీ సభ్యుల ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ జాతరకు గ్రామ ప్రజలు అదేవిధంగా పలు గ్రామాల నుండి తండోపతండాలుగా ప్రజలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని దేవుడి ఆశీస్సులు అందరూ తీసుకోవాలని దర్గా కమిటీ సభ్యులు పేర్కొన్నారు మూడు రోజులుగా జరిగే ఉత్సవాలలో మొదటి రోజు రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు గంధం తీయడం జరుగుతుందన్నారు రెండవ రోజు రాత్రి తొమ్మిది గంటల నుండి తెల్లవారుజామున వరకు కావాలి నిర్వహించడం జరుగుతుందని మూడవరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. మహమ్మద్ రఫీ మజీద్ సదర్, కమిటీ అధ్యక్షులు ఎస్.కె సలావుద్దీన్, ఉపాధ్యక్షులు సర్వర్, సెక్రెటరీ ఎండి తహర్ పాషా, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె షకీల్, క్యాషియర్ సద్దాం హుస్సేన్, జైంట్ క్యాషియర్ ఎస్.కె ఆసిఫ్, జాయింట్ క్యాషియర్ ఎస్.కె షఫీ, ఎస్కే షాబుద్దీన్, ఎండి జాకీర్ హుస్సేన్, ఎండి సాజిద్ పాషా, ఎస్కే సలీం, ఎండి యూనిస్ ఖాన్, ఎండి హమీద్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# మియాపూర్ డిప్యూటీ కమిషనర్ కి వీధిదీపాల కోసం బీజేపీ నేతల వినతి పత్రం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ సర్కిల్ కార్యాలయం లో హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు మెయిన్ రోడ్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా మియాపూర్ సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో వీధి దీపాలు తగిన విధంగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించే పాదచారులు , వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.అందువల్ల, పై పేర్కొన్న రహదారిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించి, పనిచేయని దీపాలను తక్షణమే మరమ్మతులు చేయించవలసిందిగా మనవి చేస్తూ వినతి పత్రం సమర్పించారు అలాగే పెద్దవి (హైమాస్ట్) వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీఉమ్మడి మియాపూర్ డివిజన్ తరపున ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్,సీనియర్ బిజెపి నాయకులు జాజార శ్రీనివాస్ లు పాల్గొన్నారు




# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య.

## సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు.



దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్, గాజులరామారం సి ఎం సి అధికారుల ప్రత్యేక డ్రైవ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తులిప్ గ్రాండ్ హోటల్, సూరారం నుండి సాయి బాబా నగర్, సూరారం వరకు పాదచారులకు అసౌకర్యం కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు, బోర్డులు మరియు ఇతర ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక డ్రైవ్‌ను గాజులరామారం సి ఎం సి అధికారులతో సమన్వయం చేసుకొని నిర్వహించగా, పాదచారుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించడం ద్వారా ఫుట్‌పాత్‌లను పాదచారుల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, అలాగే టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పాదచారి మార్గం కల్పించడం లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



# విప్లవ స్వప్నం ప్రశాంత్ బోస్ కన్నుమూత..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మావోయిస్టు పార్టీ అగ్ర నేత ప్రశాంత్ బోస్ 80 ఏళ్ల వయసులో తీవ్ర అనారోగ్య సమస్యలతో శుక్రవారం ఉదయం జార్ఖండ్ లోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు కన్నుమూసారు. 2021 సంవత్సరంలో జంషెడ్ పూర్ సమీపంలో ఓ టోల్ గేట్ వద్ద ప్రశాంత్ బోస్ అయిన భార్య షీలా మారండీ ఇద్దరిని జార్ఖండ్ పోలీసులు అరెస్ట్ చేసే నాటికి బోస్ పై కోటి రూపాయల రివార్డ్ ఉంది. పట్టుబడిన నాటి నుంచి జార్ఖండ్ లోని బిర్సా ముండా సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తు తీవ్ర అనారోగ్య సమస్యలతో శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో కన్నుమూసారు. ప్రశాంత్ బోస్ అలియాస్ కిషన్ దా, మనీష్, నిర్భయ్, మహేష్ వంటి పేర్లతో మావోయిస్టు పార్టీలో అత్యున్నత రెండవ స్థాయి నాయకుడిగా బోస్ ఉన్నారు. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో భూస్వామ్య వర్గాలను వారి సైన్యాలను లక్ష్యం చేసుకొని పీడిత ప్రజల పేరిట ఎంసిసి నిరంతరం చేసిన హత్యలు, దాడులు మొదలు ఎంపీ సునీల్ మహతో, మైనింగ్ అధిపతి ధనై కిస్కు సహా వందలాది మందిని హత్య చేసిన నేరాలు బోస్ పై ఉన్నాయి. నాగా తిరుగుబాటు బృందం నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ ఇసాక్ మొయివాను సంప్రదించడంలో బోస్ కీలక పాత్ర పోషించారని అధునాతన ఆయుధాలు మందుగుండు కోసం చైనాతో ఈ బృందం ఒప్పందం కుదుర్చుకున్నట్లు జార్ఖండ్ పోలీసులు గతంలో పేర్కొన్నారు. అదే సమయంలో అనారోగ్య కారణాలతో బోస్ మావోయిస్టు పార్టీకి భారంగా మారడంతో బోస్ స్వయంగా లొంగిపోవాలని ఒక నాటకంగా ప్రణాళిక చేసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దేశంలోని మావోయిస్టు ఉద్యమానికి విజ్ఞాన సర్వస్వం వంటి శక్తి బోస్ అంటు అతని నుండి రాబట్టిన సమాచారం ఒక సముద్రం లాంటిదని దాన్ని విశ్లేషించడానికి నెలల సమయం పడుతుందని పోలీస్ రికార్డులు ఉన్నాయి. భారత దేశంలో అత్యంత వృద్ధ మావోయిస్టు నాయకుడైన ప్రశాంత్ బోస్ నక్సల్ బరి నుంచి వచ్చిన మొదటి తరం నాయకుడు అయితే బోస్ భార్య షీలా



మారండీ మావోయిస్ట్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ కేంద్ర కమిటీకి ఎంపికైన ఇద్దరు మహిళలలో ఒక్కరుగా ఉన్నారు. దేశ అంతర్గత భద్రతకు పెనుప్రమాదం మావోయిజం అంటు మావోయిస్టు పార్టీ నిర్మూలన లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ప్రారంభించిన కగార్ మావోయిస్టు పార్టీకి ఓ శాపంగా మరి ఆరు దశాబ్దాల ఉద్యమాన్ని అంపశయ్య మీద పెట్టింది.

# విద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేయాలని హైకోర్టు చేసిన సూచనను పునరాలోచన చేయాలని విజ్ఞప్తి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించి కళాశాల యాజమాన్యాల విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి!

-కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు -పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం

విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు గత నాలుగు ఏండ్ల నుండి సుమారు రూ!!8,000 వేల కోట్ల బకాయిలు ప్రభుత్వం నుండి రావడంలో జరుగుచున్న జాప్యంతో, కళాశాలల యాజమాన్యాలు నానా ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు చెల్లించేలాగ చర్యలు చేపట్టాలని కోరుతూ,హై కోర్టును ఆశ్రయించగా,వచ్చే విద్యా సం!!నుండి విద్యార్థులే ఫీజులు చెల్లించాలని,ప్రభుత్వం బకాయిలు చెల్లించాక తిరిగి విద్యార్థులు చెల్లించిన ఫీజులను తిరిగి చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని,తుది తీర్పునకు లోబడి ఫీజుల వసూలు విధానం ఉంటుందని,తుది తీర్పు మధ్యంతర ఉత్తర్వులకు భిన్నంగా ఉంటే విద్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజులను కాలేజీలు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొనడం జరిగిందని రాష్ట్ర బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పైననే ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని,హైకోర్టు సూచన మేరకు నిరుపేద విద్యార్థులు కళాశాలల యాజమాన్యాలకు ఫీజులు చెల్లించలేరని ఎస్సీ,ఎస్టీ ఫీజు రీయింబర్స్మెంట్ కు రాష్ట్ర వాటా విడుదల చేయక పోవడంతో కేంద్ర నిధులు రూ.276 కోట్ల నిధులు వెనక్కి వెళ్ళినట్లుగా వార్తలు వస్తున్నాయని,విద్యా మంత్రిగా ఉన్న సిఎం గారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,బడ్జెట్లో విద్యకు 15 శాతం కేటాయిస్తామని కేవలం8.22 శాతంతో 26,108 కోట్లు కేటాయించడం జరిగిందని, ఎది ఏమైనప్పటికీ సిఎం గారే విద్యా మంత్రి



కావడంతో విద్యా విధానంలో ఎలాంటి ఇబ్బందుల కల్గవద్దని,నాణ్యమైన,ఆధునికమైన ల్యాబులు,డిజిటల్,క్లాస్ రూమ్స్, లైబ్రెరీ,ఉపాధ్యయుల కొరత లేకుండ విద్యను అందించాలని సిఎం రేవంత్ ను బీసీ నేతలు కోరారు.

## కేసీఆర్ కార్యాలయం పై దాడి యావత్ తెలంగాణ మీద జరిగినట్లే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇదేనా మీ ప్రజా పాలన.బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావుగజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి యావత్ తెలంగాణ మీద దాడి చేసినట్లు భావిస్తున్నాం.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి..సీఎం రేవంత్ రెడ్డి గుండాయిజం పరిపాలనను ప్రోత్సహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం.. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న పాలన అని మేము



ప్రశ్నిస్తున్నామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో శాంతిభద్రతలు కూడా లోపభూయిష్టంగా మారాయి. గజ్వేల్ కార్యాలయం పై జరిగిన దాడి ఇందుకు నిదర్శనం. ఇలాంటి అరాచక పరిపాలనను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక వాటిని డైవర్షన్ చేసేందుకు హింస రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. మళ్లీ ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరిస్తున్నామన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపీఎస్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి చేరుకొవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్‌ను శనివారం రోజున జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యూా వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా చెక్ పెట్టేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.




# ఘనంగా ఈస్టర్ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామం సీయోను ప్రార్థన మందిరం లో ఈస్టర్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.క్రైస్తవుల ముఖ్యమైన పండుగ లలో ఒకటి ఈస్టర్ డే..యేసు ప్రభువు మరణాన్ని జయించిన రోజు.పునరుత్తనుడై తిరిగి లేచిన దినము .సమస్త మానవాళి కొరకు సిలువలో మరణించి 3వ రోజున మృత్యుంజయుడై తిరిగి లేచినాడు.ఆయన యొక్క జననము ఆయన యొక్క మరణము మరియు ఆయన యొక్క పునరుత్తనము చరిత్ర లో చెరిగిపోని ముఖ్యమైన సంఘటనలు గా నిలిచాయి.ఆయన పునరుత్తన వేడుకలను ఘనంగా సుద్దాల గ్రామం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ స్వామిదాసు.ప్రేమ్ దాస్ సంగ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు

# హక్కులను సాధిద్దాం

## ముఖ్య అతిథులుగా మొగిలి సతీష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హ్యూమన్ రైట్స్

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో అల్కాపురి కాలనీలో ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లో నూతనంగా ఎన్నుకోబడ్డ సభ్యులకు బొకే, శాలువాతో,సత్కారం.. ఐడి కార్డులు మరియు మెమోరాండం ఇవ్వటం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ మాట్లాడుతూ.. సమాజంలోజరుగుతున్న మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పెద్దపల్లి జిల్లా, జగిత్యాల జిల్లా సభ్యుల తో పలు సమస్యలపై చర్చించటం జరిగింది.. పాల్గొన్న సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎండి సాబీర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి రాపర్తి సాగర్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, తుదిగేని ప్రశాంత్ జిల్లా సెక్రెటరీ, గువ్వ తిరుపతి, గుర్రం శ్రీనివాస్, కోమురయ్య.. తదితరులు పాల్గొన్నారు






# వేములవాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పిఎంఎస్హెచ్ఆర్ఐ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం కరీంనగర్‌లో పారిశ్రామిక సందర్శన నిర్వహించారు పాఠశాలలోని 'టూరిజం అండ్ హాస్పిటాలిటీ', 'హెల్త్‌కేర్' విభాగాల అభ్యాసంలో భాగంగా విద్యార్థులు కరీంనగర్‌లోని ప్రముఖ శ్వేత హోటల్‌తో పాటు చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా శ్వేత హోటల్‌లో మేనేజ్‌మెంట్ విధానాలు, అతిథి మర్యాదలు, నిర్వహణ తీరును విద్యార్థులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, వైద్య సేవలు మరియు ఆరోగ్య రంగంలోని మెళకువలను అవగాహన చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ఇలాంటి ప్రత్యక్ష పర్యటనల ద్వారా వృత్తి విద్యా రంగాలపై పూర్తి అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు రవీందర్, సలాం, హమీద్, దివ్య, రోహిణి, శ్రీలత మరియు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని సంబంధిత విభాగాల సమాచారాన్ని సేకరించారు.













# అధికారుల చుట్టు తిరుగుతు వేడుకుంటున్న కాంపల్లి లక్ష్మీ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



తనకు న్యాయం చేయాలని వేడుకుంటు ఓ తల్లి పోలీస్ స్టేషన్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, చివరికి జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి రెండు చేతులు జోడించి వేడుకుంటున్న ఘటన చోటుచేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ వద్ద కన్నీటి పర్యంతం అవుతు తన గోడు వెళ్లబోసుకుంటున్న కాంపెల్లి లక్ష్మి మాటల్లో ఇక్కడ. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని అరుణక్క నగర్ నివాసిని. రెండు దశాబ్దాల క్రితం అనారోగ్యంతో భర్త మృతి చెందారని, చిన్న కిరణం దుకాణం నడుపుకుంటూ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నట్లు తెలిపింది. తన అనుమతి లేకుండా తన స్థలంలో నవరాత్రుల సమయంలో కొందరు తాత్కాలిక గణపతి మండపం వేసినట్లు తెలిపింది. మరో ఏడాది సిమెంట్ పిల్లర్లు నిర్మాణం చేసినట్లు ప్రస్తుతం పూర్తిగా స్థలం ఆక్రమించి సిమెంట్ గోడలు రేకులతో అక్రమ నిర్మాణం చేస్తున్నట్లు తన ఇంట్లోకి నడిచే స్థలం లేకుండా పోయిందని వాపోయింది. అక్రమ నిర్మాణం నిలిపి వేయాలని పోలీసులు, వార్డ్ అధికారులు చెప్పిన కొందరు రాత్రికి రాత్రే నిర్మాణం చేశారని ఆరోపించింది. న్యాయం కోసం పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్ వద్దకు తిరుగుతున్నట్లు అక్రమ నిర్మాణం నిలిపివేయాలని న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటుంది.